ఈనాడు

Date : 18/01/2023

## మెట్రోరైల్ అదనపు సేవలు

ఈనాడు, హైదరాబాద్: క్రికెట్ మ్యాచ్ సందర్భంగా స్టేడియానికి వచ్చే ప్రేక్షకుల కోసం అదనపు సేవలు అందిస్తున్నట్లు మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- ఉప్పల్ మెట్రోరైల్ స్టేషన్‌లో టికెట్ల కోసం అదనంగా పది కౌంటర్లు, ఎన్జీఆర్ఐ స్టేషన్‌లో ఐదు ఏర్పాటు చేశారు.
- నాగోలు-రాయదుర్గం కారిడార్‌లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ప్రతి ఐదు నిమిషాలకు ఒక రైల్ ఉంటుంది. నాగోలు స్టేషన్‌లో రెండు మెట్రోరైళ్లను ముందస్తుగా నిలిపి ఉంచనున్నారు.

నమస్తే తెలంగాణ

Date : 18/01/2023

# 5 నిమిషాలకో మెట్రో



సిటీబ్యూరో, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో బుధవారం కారిడార్-3 (నాగోల్-రాయదుర్గం)లో మెట్రో రైళ్లు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నిమిషాలకు ఒక రైలు బదులు 5 నిమిషాల ఫ్రీక్వెన్సీతో, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 4 నిమిషాల ఫ్రీక్వెన్సీతో నడుపుతామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మెట్రో రైళ్ల రాకపోకలపై సమీక్ష నిర్వహించిన ఆయన ఎల్అండ్‌టీ ఎమ్ఆర్‌హెచ్ఎల్ ఎండీ కేవీబీ రెడ్డితో కలిసి చర్చించి, రాత్రి 9 గంటల తర్వాత రద్దీ ఉంటే అదనపు మెట్రో సేవలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. స్టేడియం మెట్రో స్టేషన్‌లో 10 కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.